

# నవభూమి హైదరాబాద్

27 అక్టోబర్,2024 ఆదివారం|పేజిలు:13

www.epaper.navabhoomi.in


## ప్రగతి నగర్‌లో..

# కెమికల్ బాంబ్

- ప్రజల ఊపిరి తీస్తున్న ఫ్యాక్టరీలు
- ఏలిఫ్ ఏరియాలోని నిబంధనలకు విరుద్ధంగా ఫ్యాక్టరీలు విష వాయువులు వదులుతుండడంతో - ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా
- విషవాయువు వదులుతున్న ప్యాక్టరీలను మూసీవేయాలని, పిసిబి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్













**కుత్బుల్లాపూర్, అక్టోబర్: ( నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ పరిధిలోని,ప్రగతినగర్‌లో కెమికల్ బాంబ్‌లు ఏ క్షణమైనా పేలే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.విశాఖలో ఎల్జీ పాలీమర్స్ తరహాలోనే ప్రగతినగర్‌లోనూ ఇళ్ల మధ్య ఉన్న ఈ ఫ్యాక్టరీలు ప్రజల ఊపిరి తీస్తున్నాయి. రోజూ చీకటి పడే సమయానికి విషవాయువులను నెమ్మదిగా గాలిలోకి వదిలి లక్షల మంది ప్రాణాలకు ముప్పు తెస్తున్నాయి. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో ఎలీప్ ఇండస్ట్రియల్ ఏరియా ఉంది. ఇప్పుడీ ప్రాంతం అపార్ట్‌మెంట్లు, ఇళ్లతో సందడిగా మారింది. ప్రగతినగర్, నిజాంపేట ఏరియాలో దాదాపు లక్షన్నర మంది ప్రజలు జీవిస్తున్నారు. ఎలీప్ ఏరియాలో ఉన్న ఫ్యాక్టరీలు నిబంధనలకు విరుద్దంగా విషవాయువులను గాలిలోకి వదిలేస్తున్నాయి. ఇవి వదులుతున్న విష వాయువులు అటు గాజులరామారం, ఇటు నిజాంపేట, బాచుపల్లి చివర వరకు వ్యాపిస్తున్నాయి. ఈ పరిధిలో ఉండే దాదాపు రెండు లక్షల మంది తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. విష వాయువులు పీల్చి తీవ్ర అస్వస్థతఇటీవల ఒక కంపెనీ వదిలిన విష వాయువును పీల్చి పిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. కంపెనీ సమీపంలో ఉండే ఇళ్లల్లోని వారిలో ఆరోగ్య సమస్యలు మొదలయ్యాయి. కొందరు వాంతులు చేసుకుంటూ ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. తలుపులు వేసుకున్నా విష వాయువు ఘాటు తీవ్రంగా వస్తోంది. %అ%95 మాస్కులు పెట్టుకున్నా ఘాటు వస్తూనే ఉంది. అర్ధరాత్రి వరకు సదరు ఫ్యాక్టరీ విష వాయువును వదులుతూనే ఉంది. ప్రతి రోజూ ఇలా జరుగుతున్నా, స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. కంపెనీ ఎదుట స్థానికుల ధర్నా విష వాయువు వదులుతున్న కంపెనీ ఎదుట మహిళలతో సహా స్థానికులు ధర్నా చేశారు. జనం ప్రాణాలు తీయడానికి ప్రయత్నిస్తున్న కంపెనీని మూసేయాలని, మిగిలిన ఫ్యాక్టరీలను అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది వచ్చి గాలిలో నాణ్యత పరిశీలించగా విషవాయువులు ఉన్నట్లు నిర్ధారణ అయింది. అయినా అధికారులు మాత్రం ఇంత వరకు చర్యలు తీసుకోలేదు.

**నా పరిధిలో లేదు : ఈఈ రాజేందర్**

విష వాయువు వదులుతున్న కంపెనీపై చర్యలు తీసుకునే అధికారం తనకు లేదని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజేందర్ చెప్పడం స్థానికులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. పైఅధికారులను సమాచారం ఇస్తానని ఆయన చేతులు దులుపుకుని వెళ్లిపోయారు. భూమిలోకి ఫ్యాక్టరీ వ్యర్థాలు ఎలీప్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ఫ్యాక్టరీలు కెమికల్ వ్యర్థాలను భూమిలోకి పంపిస్తున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఒక ఫ్యాక్టరీ ప్రాంగణం ఏకంగా డ్రైనేజీలా మారిపోయింది. ఇక్కడున్న ప్రతి ఫ్యాక్టరీలోనూ ఇదే పరిస్థితి. కెమికల్ వ్యర్థాలు భూమిలోకి ఇంకడం వల్ల ప్రగతినగర్ ఏరియాలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయి. చర్మ సమస్యలు ఎక్కువయ్యాయి. జుట్టు ఊడిపోవడం, నరాల బలహీనత వంటి ఇతర సమస్యలను స్థానికులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఎలీప్‌లో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలను మూసేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు

# ప్రక్రియ వేగవంతం

స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ముందుకొచ్చిన

మేగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200

కోట్లను కేటాయించిన మేఘా కంపెనీ

యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ

నిర్మించే బాధ్యతలను స్వీకరించిన మేఘా కంపెనీ

సచివాలయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో మేఘా

కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు

7



## సర్వే నెంబర్ 58,నుంచి 226 వరకు

# రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో భూ రిజిస్ట్రేషన్ సమస్యలకు పరిష్కారం చేయాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారితో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్సమావేశం అయ్యారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కొన్ని కాలనీల్లో వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్రిజిస్ట్రార్నిలిపివేయడంతో,దాన్నిపునరుద్దరించాలని కోరుతూ శనివారం మినిస్టర్ క్వార్ లో రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతిపత్రం అందజేశారు. అనుమతులతో పాటు సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నా, రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి శ్రీశైలం గౌడ్ వివరించారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ గారికి ఆదేశాలు జారీ చేశారు. యథాతతంగా రిజిస్ట్రేషన్లు అయ్యేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంత్రిని కలిసినవారిలోదుర్గారావు,అప్పారావు,వెంకట రమణయ్య,ఓబుల్రెడ్డి,సత్యం,హర్షారెడ్డి, రాజేష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ నేత యూసుఫ్‌కు బెయిల్

## రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపిన యూసుఫ్




**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** అక్రమ కేసులో అరెస్టయి బెయిల్ పై విడుదలైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్‌ను పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కలిశారు. శనివారం హైదరాబాద్ వచ్చిన యూసుఫ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎల్గొయి ప్రభాకర్, నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు పద్మనాభరావు తదితరులను మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టిన విషయం తెలుసుకుని వెంటనే స్పందించి తనను జైల్లో పరామర్శించి, తన విడుదలకు కృషి చేసిన ఫెడరేషన్ రాష్ట్ర నాయకులకు యూసుఫ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఏ నేరం చేయకున్నా, కొందరు వ్యక్తుల తప్పుడు ఫిర్యాదులతో పోలీసులు తనపై అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపారని యూసుఫ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎస్సీ ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధుల ఖర్చుపై సమీక్షిస్తాం

## డిబిఎఫ్ బృందానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హామీ



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి ,అక్టోబర్ 26 :**దళిత,గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధుల ఖర్చుతో పాటు సంక్షేమ పథకాల అమలు పై త్వరలో సమీక్ష నిర్వహించి అభివృద్ధి ఫలాలు ఎస్సీ ఎస్టీ లకు అందె విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల పై కమిషన్ సమీక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్,జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో డిబిఎఫ్ బృందం కమిషన్ చైర్మన్ ను కలిసి చర్చించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలలు అణగారిన వర్గాలకు అందెవిధంగా కమిషన్ ప్రయత్నం చెస్తుందన్నారు.వివక్ష,అంటరానితనం అత్యాచారాల ను నిరోధించడంతో పాటు విద్య,ఉపాధి,భూమి సమస్యల పరిష్కారానికి కృషి చెస్తున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులకు 41 సిఅర్పి ని వర్తింప చెయవద్దని త్వరలో కేంద్ర సామాజిక మంత్రి తో పాటు,జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ లను ఎస్సీ ఎస్టీ సంఘాల బృందం తో కలుస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాముబాబు నాయక్ , ప్రొపెసర్ తడ్క యాదగిరి, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# టేకిలా-గోల్డేన్ బ్యారేజ్ పబ్‌ను సీజ్ చేయాలి: బీజేపీ నేత ఆకుల


The Commissioner,
Nizampet Municipal Corporation.

**కుత్బుల్లాపూర్-నవభూమి:** టేకీలా – గోల్డెన్ బ్యారెల్ పబ్ ను సిజ్ చేయాలని సైబరాబాద్ కమిషనర్ నిజాంపేట కార్పొరేషన్ లో ఫిర్యాద్ చేయడం జరిగిందని బిజెపి నాయకులు ఆకులు సతీష్ తదితరులు తెలిపారు.

# పోలియో వ్యాధిని సమాజం నుంచి నిర్మూలించడం మన అందరి బాధ్యత

- కూకట్‌పల్లి రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు
- ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో డా. యోబుకు సన్మానం






**కూకట్ పల్లి, అక్టోబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** పోలియో వ్యాధిని సమాజం నుంచి నిర్మూలించడం మన అందరి బాధ్యత అని, దాని కోసమై 5 సంవత్సరములు లోపు వయస్సు కలిగిన పిల్లలందరికీ బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని కూకట్ పల్లి రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పోలియో నిర్మూలన కోసం విశేషంగా కృషి చేసిన కూకట్ పల్లి రామ్ దేవ్ రావ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబును, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రసాద్ రావు లను శాలువా కప్పి పుష్ప గుచ్ఛము, మెమెంటో లను అందించి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ 2008 సంవత్సరం నుండి ఇప్పటివరకు నిరంతరాయంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని కూకట్ పల్లి రాందేవ్ రావ్ హాస్పటల్, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నారన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అని అన్నారు. ఇటువంటి సమాజ ఆరోగ్య అభివృద్ధి కొరకు నిర్వహించే కార్యక్రమంలో రాందేవ్ రావ్ హాస్పటల్ భాగస్వామ్యత కలిగి ఉండడం చాలా ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ కె శ్రీనివాసరావు, సెక్రెటరీ డి శివరామకృష్ణ రావు, క్లబ్ యొక్క నూతన అధ్యక్షులు పి వి ఎస్ రవీంద్ర వర్మ, క్లబ్ మాజీ అధ్యక్షులు జి శివశంకర రావు, ఆర్ మురళీకృష్ణ, ప్రముఖ వెల్నెస్ కోచ్ జయప్రకాష్ నంబూరు, హాస్పటల్ ఉద్యోగులు తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# గ్రేస్ కాన్సర్ వాలంటీర్ రన్ 2024 పోటీలో ప్రథమ, ద్వితీయ విజేతలుగా ప్రభు కుమార్, ఎరవెల్లి జగన్

- గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చిన్నబాబు సుంకవల్లి నిర్వహణలో పోటీలు
- ఆరోగ్యం పట్ల అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగించేందుకు కృషి







**కూకట్‌పల్లి, అక్టోబర్ 26, (నవభూమి ప్రతినిధి) :**గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో శనివారం నిర్వహించిన గ్రేస్ కాన్సర్ వాలంటీర్ రన్ 2024 పోటీలో ప్రథమ, ద్వితీయ విజేతలుగా తెలంగాణ హై కోర్ట్ లాయర్ ప్రభు కుమార్, జేఎన్టీయుహెచ్ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ లు నిలిచారు. ఈ సందర్భంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ..ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు. క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగిస్తూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నామన్నారు. కరోనా సమయంలో మెడికల్ కిట్స్ పంపిణి చేశామని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు క్యాన్సర్ మహమ్మారి ని అరికట్టెందుకు మాతో కలసి రావాలని ప్రజలకి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన వారికి గ్రేస్ కాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్.సుంకవల్లి చిన్నబాబు, ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ప్రమీల బహుమతులు అందించగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సభ్యులు, రన్నర్స్ ను అభినందించారు.

# మతసామరస్యానికి గార్మి ఉత్సవాలు దోహదం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 127 డివిజన్ రంగారెడ్డి నగర్ పరిధిలోని గాంధీ నగర్ లో గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.శివ కుమార్ ,సుబ్బా రెడ్డి ,భాస్కర్ రెడ్డి .ఉస్మాన్, తాహెర్ ఖాన్ ,ఇర్ఫాన్ ,సల్మాన్,మున్నా,అహ్మద్ ,ఫిరోజ్ ,తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం: ఎమెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్: ( నవభూమి ప్రతినిధి)** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు గారు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ఈరోజు శంభిపూర్ర్ కార్యాలయం లో కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# పేదల జోలికి వేస్తే సహించేది లేదు: ఎంపి ఈటల రాజేందర్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** పేదల జోలికి సహించేది లేదనీ మాల్కాజిగిరి ఎం పి ఈటేల రాజేందర్ అన్నారు. శనివారం దుండిగల్ పరిధీలోని సర్వే నెంబర్ 453,454 భూములకు సంబంధించిన భాధీతులు ఎంపి ఈటేల రాజేందర్ కు వారి సమస్యను వివరించారు.అదీకారులతో మాట్లాడుతాననీ భరోసా ఇచ్చారు. భూములు తీసుకుంటే తమకు ప్రత్యామ్నాయ చూపించాలన్నారు.ఏపుడో ఇచ్చిన పట్టాలను ఇపుడు వాటిని మాట్లాడడం ఏమిటన్నారు.బిజేపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లా రెడ్డి మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలన్నారు. కౌన్సిలర్ కృష్ణ, గోపాల్ రెడ్డి, కృష్ణాయాదవ్ తోపాటు, బిజెపి అధ్యక్షులు మల్లేష్, బిజెపి నాయకులు ఆకులు మల్లేష్ విఘ్నేశ్, తో పాటు,అన్ని పార్టీల నాయకులు,భాధీతులు పాల్గొన్నారు.కాగా దుండిగల్ ఎమ్మార్వో మతిన్ ప్రభుత్వ, పై అధికారుల ఆదేశాల మెరుకు సర్వే నెంబర్ 453,454లో భూములను సర్వే చేయడం జరిగిందన్నారు. కబ్జా దారులకు నోటిసులు ఇవ్వడం జరిగిందన్నారు. అసైలా లబ్ధి దారులకు న్యాయం జరుగుతుందన్నారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395ను సవరించాలి

- మీడియా అకాడమీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి
- అక్రెడిటేషన్ల విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి
- మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి.







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 26 :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు, చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార,పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015 లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239 ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో లో సీనియర్ ఎడిటర్‌లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో అన్నారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ చైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395 ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్‌కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా,చంద్రశేఖర్,రాజశేఖర్,నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో వెనుకబడిన తరగతుల

# నాయకులు ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు



**మేడ్చల్-నవభూమి:** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆర్. ఇందిరా, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అత్యంత వెనుకబడిన తరగతుల నాయకులు ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ బృందం తేదీ 07-11-2024 రోజున రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బి.సి. కమిషన్ చైర్మన్ శ్రీ నిరంజన్ నేతృత్వంలోని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న విషయం వివరించడం జరిగింది. అత్యంత వెనుకబడిన తరగతుల కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాశాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు ఆక్షేపనలను సభ్యుల ముందు హాజరై, వ్యక్తులు గాని, నమోదిత మరియు నమోదుకాని అసోసియేషన్ల నుండి వారి వాదనలను తెలియజేయవచ్చని తెలుపనైనది. ఈ సమావేశం లో ముజాహిద్ ఖాన్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, శ్రీ చిందం పాండు వంశరాజ్, అధ్యక్షులు, తెలంగాణ సంచార జాతుల ఎం బి సి సంక్షేమ సంఘం, శ్రీ జెల్లి స్రవాంత్ ఉపాధ్యక్షులు, శ్రీ యస్. మల్లేష్, మందుల కుల సంఘం నాయకులు, శ్రీ బి. సతీష్, బుక్క అయ్యవార్ కుల సంగం నాయకులు శ్రీ యస్.మధు. శ్రీ శ్రీకాంత్, బుడుబుక్కల కుల సంగం నాయకులు ఇతర అత్యంత వెనుకబడిన తరగతుల కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమం



**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి-** చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

మహేందర్ రెడ్డి కామెంట్స్ : వైద్యం ఎంతో పవిత్రమైనది. వైద్యులు దేవుళ్ళతో సమానం. ప్రపంచానికి వైద్యం, విద్యను అందించిన ఘనత ప్రాచీన భారతదేశానిదే. ధన్వంతరి లాంటి ఎంతో మంది ప్రాచీన వైద్యులు ప్రపంచానికి వైద్య విషయాలను చాటారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని గొప్ప డాక్టర్లు గా ఎదిగి తల్లిదండ్రుల కలలు సకారంహ చేయండి. పేదలకు బాధ్యతగా వైద్యాన్ని నిస్వార్ధంగా అందించండి. కళాశాలకు, రాష్ట్రానికి దేశానికి మంచి పేరును తీసుకురండి. ప్రభుత్వం కూడా వైద్యం, వైద్య విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది.

# ఎస్ఎన్‌డిపి పనులు పునరుద్ధరించాలని నిరాహార దీక్ష

## ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం








**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26:(నవ భూమి ప్రతినిధి)** అ,ర్ధాంతరంగా ఎస్ ఎన్ డి పి పనులు ఆపడంతో దోమలు వాసనతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని కాసాని కృష్ణ ఇంక్లూ రెసిడెన్షియల్ వారు రోడ్డుపై టెన్త్ వేసి రిలే నిరాహారదీక్ష ఎంతోమంది ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మేయర్ కమిషనర్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన వారు స్పందించడం లేదని రిలే నిరాహార దీక్ష చేపట్టమని అసోసియేషన్ వారు తెలపారు.

# మూసీ పునరుజ్జీవం చేద్దాం







**మేడ్చల్-నవభూమి :** టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం చలో పిలాయిపల్లి - మక్త అనంతరం కార్యక్రమంలో మూసీ పునరుజ్జీవనం చేద్దాం. రైతులు, కులవృత్తుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దం మూసి నది పరివాహక రైతాంగాన్ని కాపాడుకుందాం. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మూసీ నది పరివాహక ప్రాంత రైతుల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి నది పునరుజ్జీవన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ.. ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి..ఒకప్పుడు మన ప్రాంతంలో వేలాది ఎకరాలకు సాగు నీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించిన మూసి నదిని మళ్లీ పునరుజ్జీవనం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తీసుకున్న దృడవసంకల్పం నేరవేరాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ ఎం.శరత్ చంద్ర రెడ్డి, ఘట్ కేసర్ మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్ కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాల యాదవ్, కౌన్సిలర్, కడపోల్ల మల్లేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు సి హెచ్. మచ్చేందర్ రెడ్డి, జిల్లా మత్స శాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ లు కే.నాగరాజు ముదిరాజ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్ రావ్, రహీం, ఎస్. నర్సింగ్ రావ్, డి సి సి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ సీనియర్ నాయకులు సిరాజ్ భాయ్, బొక్క సత్తి రెడ్డి, మేకల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నేత డిఎన్ వెంకటేష్ కన్నుమూత

- హఠాత్మరణంతో నేరెడ్మెట్‌లో విషాద ఛాయలు
- అంతిమ యాత్రకు వందలాదిగా తరలివచ్చిన జనం, బిజెపి శ్రేణులు
- నివాళులర్పించిన ఎంపీ ఈటల రాజేందర్





**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** బిజెపి సీనియర్ నేత డి ఎన్ వెంకటేష్ (డాన్ వెంకటేష్ ) శనివారం తెల్లవారుజామున ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గురువారం సాయంత్రం కాస్త నలతగా ఉందని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారు. వెంకటేష్ కు భార్య లీలావతి (మాజీ కౌన్సిలర్ ), ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు . డిఎన్ వెంకటేష్ మొదటినుంచి కూడా బిజెపికి అంకితభావంతో పనిచేసి మంచి కార్యకర్తగా ముద్ర వేసుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ డి ఎం వెంకటేష్ కు అనేక పదవుల్లో అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం ఆయన మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఇటీవల ప్రారంభమైన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ తో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నాడు.

డి ఎల్ వెంకటేష్ హఠాత్ మరణంతో నేరేడ్మెట్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నేరేడ్మెట్ లోని చారిత్రాత్మకమైన శ్రీరామ్ మందిరం అధ్యక్షులుగా కూడా డిఎన్ వెంకటేష్ పనిచేశారు. ప్రస్తుతం శ్రీరామ్ మందిరం చీఫ్ అడ్వైజర్ ఉన్నారు. ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలలో ఆయన అమ్మవారి ఊరేగింపులో కూడా పాల్గొన్నారు. నేరేడ్ మెట్ లో ఉన్న వెంకటేష్ నివాసానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ వచ్చి వెంకటేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని వెంకటేష్ మృతదేహంపై కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి లాయల్ గా ఉన్నటువంటి డిఎన్ వెంకటేష్ ను కోల్పోవటం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ , వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ నరసింహ గౌడ్ , వాసంశెట్టి శ్రీనివాస్, రవి కుమార్ తో పాటు అనేకమంది బిజెపి నాయకులు పార్టీ శ్రేణులు వెంకటేష్ కు ఘనంగా నివాళు లర్పించి, కడసారి వీడ్కోలు పలికారు. డిఎన్ వెంకటేష్ అంతిమయాత్రలో వందలాదిమంది ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని డిఎన్ వెంకటేష్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి నిత్యావసర సరుకుల పంపిణీ

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**దీపావళి పండుగను పురస్కరించుకొని షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిశు ద్ధ కార్మికులకు ఉచితంగా సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. 25 వ వార్డు మహిళా కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిషోర్ దంపతులు ముఖ్య అతిథుల చేతిలో మీదుగా పరిశుద్ధ కార్మికులకు 25 కేజీల బియ్యం, వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ.. మనకు కలిగిన వాటిలో కొంత పేదలకు పంచడం ఎంతో పుణ్యకార్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు దానగుణాన్ని అలవర్చుకోవాలని, నందకిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానితులను కౌన్సిలర్ మాధురి నందకిషోర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, కాను అంతయ్య, రెటికల్ నందీశ్వర్, మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులైన బెజూగం రమేష్, ఏంసాని శ్రీనివాసులు, పెద్ది రాము, గడ్డం ఆంజనేయులు, అశోక్, పోశెట్టి, శ్రీశైలం, తిరుపతయ్య, ఎల్కుర్తి వీరేష్, ఆర్ఎంపి సుజిత్, ప్రకాష్ గౌడ్,బహదూర్ గూడ శ్రీనివాసులు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మిక సిబ్బంది, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి







**కుత్బుల్లాపూర్ అక్టోబర్. 26:( నవభూమి ప్రతినిధి)** కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయం, శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకుని స్వామివార్ల అనుగ్రహం పొందడం జరిగింది. నిజాంపేట్ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి సదర్ సమ్మేళన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్ యాదవ సంగం ప్రెసిడెంట్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్,జగదీష్ యాదవ్,%వా%.కుమార్ యాదవ్,. జగన్ యాదవ్, రవీంద్ర యాదవ్, .కుమార్ యాదవ్,. మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారంలో ఓ ఇంట్లో దొంగతనం

**ఆల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 26:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శివ రాం ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో బంధువుల ఇంట్లో పుట్టినరోజు వేడుకలు కెళ్ళి తిరిగి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడి 15 లక్షల విలువైన బంగారు,వెండి ఆభరణాలను అపహరించుకుని పరారైన ట్లు తెలిపారు . రాజమండ్రి నుండి తిరిగి వచ్చేలోపు దొంగతనం జరిగినట్లు శనివారం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు . అల్వాల్ పోలీసులు ఘటనస్థలనికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు





# బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా బుసలు కొడుతుంది

- బుసలే కదా అని వదిలేస్తున్నాం..కరవడానికి వస్తె చంపుతం కదా?జగ్గారెడ్డి హెచ్చరిక
- గాంధీభవన్ మీడియా సమావేశంలో టిపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ఖైరతాబాద్ అక్టోబరు 26 (నవభూమి ప్రతినిది)** గాంధీభవన్ మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ కేటీఆర్.హరీష్ లకు పిచ్చిపట్టినట్టు ఉంది అధికారం పోయే సరికి కేటీఆర్ హరీష్ కి మెంటల్ ఎక్కింది.అని అన్నారుఇంకా నాలుగు ఏండ్లు ఎప్పుడు ఐతుందా అని ఎదురుచూస్తున్నారు.కాంగ్రెస్ నీ..సిఎం నీ ఎప్పుడు బదనం చేద్దామా అని చూస్తున్నారుమేము అనని మాటలు అంటే కోపం రాదా మాకుబెవకూఫ్ చేతలు చేయొద్దు అని చెప్తున్ననాకు కోపం వచ్చి కేటీఆర్,హరీష్.కేసీఆర్ నీ తిట్టనాహరీష్.కేటీఆర్ పాగల్ గాండ్లు అయ్యారా? ఇది ఏందిరా సోషల్ మీడియాలో వాడు దొరికితే ఖైరతాబాద్ చౌరస్తాలో బట్టలు ఊడదీసి కొట్టేవన్ని అమెరికా లో ఉండి..కేటీఆర్ ఫోటో లు పెట్టీ మమ్మల్ని ట్రోల్ చేస్తున్నారు. కేటీఆర్ఇది పద్ధతి కాదు చెప్తున్న. బిఆర్ఎస్ వాళ్ళు మెంటల్ నా కొడుకులు మీరు ముఖ్యమంత్రి తో గాని నాతో అంటే జగ్గారెడ్డి తో కుస్తీ పట్టలేరు మీరు కొట్లాడా లేరు మీరు.చెత్తనా కొడుకులారా అనిగట్టిగా కౌంటర్ఇచ్చారు.కేటీఆర్..హరీష్ లకు కూడా ఈ తిట్లు రాజకీయం ఎట్లా చేయాలో తెలియదా బే మీకుఇష్యూ టేకప్ చెయ్ రేవంత్ జగ్గారెడ్డి. మంత్రులు ఎట్లా కనపడుతున్నారు కొడుకులరా కలక్టర్ నీ నేను తిట్టినట్టు పోస్ట్ చేశాడు .పోయిన గవర్నమెంట్ లో ఒకరిద్దరు కలక్టర్ లు ఫోన్ లు ఎత్తలేదు పది సార్లు ఎత్తినా ఫోన్ ఎత్తలేదు.తిట్టినా నేను తిట్టినా ఇప్పుడున్న మహిళా కలక్టర్ నీ తిట్టినట్టు పోస్ట్ పెట్టిండుఎవడు కొట్టకండీ వాడి ఫోటో బయట పెడుతున్న వాడు ఎక్కడ ఉన్న పట్టుకుని రండిరేవంత్ నీ ఇంట్లో నుండి అరెస్టు చేసినప్పుడు




తిట్టిండుమొగొడు కాబట్టి తిట్టిండు కేటీఆర్ హరీష్ లకు తిట్టే ధైర్యం కూడా లేదు ఉద్యమం ముసుగులో తెలంగాణ వాళ్ళను కూడా తిట్టారుకానీ అంత ధైర్యం ఉందా అని అడుగుతున్న అని అ న్నా ర ు వే ు వ ు ం తా ఫైటర్స్,జగ్గారెడ్డి..రేవంత్ ఫైటర్స్ మీలాగా ఆంధ్రోళ్ల పేరు పెట్టీ తిట్టం రేవంత్ పని మొదలుపెట్టి 10 నెలలే అయ్యింది పది నెలలకే తట్టుకోలేకపోతున్నారు.ఇంకా నాలుగేండ్లు ఎలా భరించాలి అని అనుకొంటున్నారుఇంకో ఐదేళ్లు కూడా అధికారంలో ఉండేందుకు ప్లాన్ వేస్తున్నాంకేటీఆర్ నీకు కొంచెం గౌరవం ఇస్తాను అని జగ్గారెడ్డి అన్నారుకానీ మీ సోషల్ మీడియాను కంట్రోల్ లో పెట్టులేదంటే మా సంగతి తెలియదుకాంగ్రెస్ వాళ్ళను లుచ్చా లు అంటున్నాడు కేటీఆర్, నేను ఇప్పుడు చెపుతున్న కేటీఆర్ లుచ్చా లకే లచ్చా మా ముఖ్యమంత్రి రేవంత్ చిట్టినాయుడు కాదురా గట్టి నాయుడు రేవంత్ రెడ్డి గట్టి పిండం అని జగ్గారెడ్డి ఈ సమావేశం గట్టిగా సమాధానం ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొడ కొడితే కేటీఆర్ కి కాళ్లు వనుకుతావ్ ధైర్యం చేయడంలో రేవంత్, జగ్గారెడ్డి తో పోటీ పడలేవు కేటీఆర్,హరిష్,కేటీఆర్..హరీష్.చిన్న పిల్లల చేష్టలు మానుకో మని చెప్పిస్తుతప్పుడు రాతలు రాయిస్తే..ఖైరతాబాద్ సెంటర్ లో వాణ్ణి తీసుకువచ్చి ముక్కు నేలకు రాయిస్తంనీ సోషల్ మీడియా కంట్రోల్ కాకపోతే.. కేటీఆర్..హరీష్ లను నడిరోడ్డు మీద నిలదీస్తాం బిఆర్ ఎస్ సోషల్ మీడియా బుసలు కొడుతుంది.బుసలే కదా అని వదిలేస్తున్నాం కరవడానికి వస్తె చంపుతం కదా?జగ్గారెడ్డి. సిఎం రేవంత్ మాటలు మొరటుగా ఉన్నా మంచోళ్ళం.మేము కాంగ్రెస్లో వాళ్ళని జాగర్తగా ఉండాలి మాతో ఈ సమావేశంలో తదితరులు పాల్గొన్నారు

# ఏ మతోన్మాదం అయినా దేశానికి ప్రమాదకరమే

- ఖడ్గిసి రమణమూర్తి, జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి




**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** మతం వేరు, మతోన్మాదం వేరు అని, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మతోన్మాదంను వ్యతిరేకించాలని... ఇది యావత్ దేశానికి అత్యంత ప్రమాదకరమని జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఖడ్గిసి రమణమూర్తి అన్నారు. దేశాన్ని కాపాడాలంటే హిందూ ముస్లిం ఐక్యతే ఏకైక మార్గమని అన్నారు. మత సామరస్యం, అన్ని మతాల్లో అసమానతల నిర్మూలనపై జైభారత్ ఉద్యమం మొదటి నుండి కృషిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జంట నగరాల




ఖడిజ్ఞాసి ధ్యాన సమాలోచన సమావేశంలో భాగంగా శనివారం ఉదయం మెహిదిపట్నంలోని ఆల్ఫా ప్లాజాలో గ్రేటర్ హైదరాబాదు ప్రభాత ధ్యాన భేరి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ మనిషి పరిపూర్ణమైన వ్యక్తిత్వానికి ఖడ్గిసి ధ్యానం చేయడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ ధ్యానం అత్యంత హేతుబద్ధమైన ధ్యాన ప్రక్రియ అని అన్నారు. సమావేశం ముగింపు సందర్భంగా పాల్గొన్న సభ్యులందరూ ఖడ్గిసి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి ఈ జాతీయ అధ్యక్షులు త్రినాథ దాసు, అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి, జైభారత్ జాతీయ కార్యదర్శులు ఖడ్గిసి రజని, ఖడ్గిసి లోక్ నాథ్, ఉపాధ్యక్షులు ఖడ్గిసి వంశీ, జైభారత్ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఎస్సి పోరాట వేదిక రాష్ట్ర ప్రధాన. కార్యదర్శి గణేష్ గల్లా, దుర్గారెడ్డీ, గ్రేటర్ హైదరాబాద్ జైభారత్ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆడపిల్లలు దాచుకోవాల్సిన పరిస్థితి నెలకొంది

- భౌరంపేట చిన్నారిని పరామర్శించిన మంత్రి సీతక్క

**కూకట్‌పల్లి, అక్టోబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** సమాజంలో ఆడపిల్లలు దాచుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కూకట్ పల్లి రెయిన్ బో ఆసుపత్రి లో భౌరంపేటకు చెందిన చిన్నారిని శనివారం పరామర్శించారు. ఆమె తో పాటు మహిళ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..చిన్నారిని బిడ్డగా చూసుకోవలసిన దుర్మార్గుడే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారి తండ్రి స్నేహితుడే ఈ ఘటనకు పాల్పడడం బాధను కలిగించిందన్నారు. అన్ని విధాలుగా చిన్నారికి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సైతం కుటుంబానికి ప్రభుత్వం



తరఫున అందించామని తెలిపారు. చిన్నారి కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రాజకీయ, కుల మతాలకు అతీతంగా సదర్ సమ్మేళనం






**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** ఆదివారం ఇందిరా పార్క్ ఎదురుగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న తెలంగాణ సదర్ సమ్మేళనానికి హాజరు కావలసిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవులు ఆహ్వానించారు. రాజకీయ, కుల మతాలకు అతీతంగా సదర్ సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. శనివారం ప్రజాభవన్లో సదర్ కమిటీ సభ్యులతో కలిసి డిప్యూటీ సీఎంను వారు ఆహ్వానించారు

# నర్సింగ్ శ్రీలత రాణిని ఘనంగా సన్మానించినఇంటర్నేషనల్ పీస్ యూత్ గ్రూప్ అధ్యక్షుడు రవి కునార్

**ఖైరతాబాద్ అక్టోబరు 26 (నవభూమి ప్రతినిధి)** నర్సింగ్ శ్రీ లత రాణి ప్రశంసా పత్రంఈ ధృవీకరణ పత్రం సమర్పించబడిందిమీ అసాధారణ సేవ మరియు మీ వృత్తికి సహకారం కోసం. మీకు ఈ సర్టిఫికేట్ అందించినందుకు మేము సంతోషిస్తున్నాము. ఇంటర్నేషనల్ పీస్ యూత్ గ్రూప్ రవి కునార్ అధ్యక్షుడప్రపంచ శాంతినిప్రోత్సహించడంలోరచయితలపాత్రశక్తివంతమైన పదాలు ప్రపంచాన్ని కదిలించే కవులతో కలిసి.శాంతి కోసం ఈ ప్రత్యేక క్షణంలో మీ ఉనికిని గౌరవించమని మేము గౌరవంగా అభ్యర్థిస్తున్నాము.26 అక్టోబర్, 2024 సాయంత్రం 5:00 సుందర విగాన కేంద్రం. షోహబ్ హాల్ ఘనంగా సన్మానించారు మా మహిమాన్విత వేడుకల వైభవానికి మీ ఉనికిని వారు ఎంతో తోడ్పడుతుంది అని అన్నారు ఈ సందర్భంగా నర్సింగ్ శ్రీ లత రాణి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు అందుకోవటం చాలా ఆనందంగా ఉంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేయటానికి సన్నాహాలు చేస్తుంది అని అన్నారు










# మాలలకు వీసీ పదవులు ఇవ్వాలి: మాల ప్రజా సంఘాల డిమాండ్



**ఖైరతాబాద్, అక్టోబరు 26 (నవభూమి ప్రతినిధి),** ఓట్లేసి గెలిపించిన మాలలకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్యాయం చేస్తుందని మాల ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.వీసీల నియామకాల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయులకు వీసీలుగా మాలల్నే నియమించాలని డిమాండు చేస్తూ శనివారం హైదరాబాదులో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి ఆధ్వర్యంలో జరిగిన మాల ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, తాళ్ళపల్లి రవి, మాల,మాల ఉపకులాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రాంచందర్, మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్, మాల జన సభ రాష్ట్ర అధ్యక్షుడు గద్ద శ్రీను, తెలంగాణ మాల మహానాడు రాష్ట్రఅధ్యక్షుడు మేక వెంకన్న, మంత్రినరసింహయ్యలు పాల్గొని ప్రసంగించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ "గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో యావత్తు మాల జాతి మొత్తం కాంగ్రెసు పార్టీకి ఓట్లేసి రేవంత్ రెడ్డికి పట్టం కట్టింది. అధికారంలోకి వచ్చాక కాంగ్రెసు పార్టీ మాలలను పూర్తిగా విస్మరించింది. ప్రత్యేకించి యూనివర్సిటీ వీసీల నియామకాల్లో మాలలకు తీవ్ర అన్యాయం చేసింది. తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను ప్రకటిస్తే అందులో ఒక్క మాల ప్రొఫెసర్ కూడా లేకపోవడం శోచనీయం. వీసీలు ప్రకటించని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయులకు మాల ప్రొఫెసర్లనే వీసీలుగా నియమించాలి. ఈ రెండు యూనివర్సిటీల్లో అర్హత కలిగిన ఒక మాల మహిళా ప్రొఫెసరుకి కూడా అవకాశమివ్వాలి. రెండు యూనివర్సిటీలకు వీసీలుగా మాలలను నియమించకపోతే కాంగ్రెసు పార్టీని మాల ద్రోహిగా ప్రకటించి రాబోయే పంచాయతీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓడిస్తామని హెచ్చరించారు.

## సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే

# కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైంది

■ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్








**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ స్పష్టంచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్ లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమీషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అనేక వర్గాల ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే... మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని స్పష్టంచేశారు.

పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని ధ్వజమెత్తారు. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు మూటలు నింపుకునే పనిలో మునిగి తేలుతున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్ లో కాంగ్రెస్ ను మట్టికరిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద ఇవాళ హైదరాబాద్ లోని నందినగర్ లో కేటీఆర్ నివాసంలో ఆయన సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వారితోపాటు కొడంగల్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు వంద మంది ఇవాళ బీఆర్ఎస్ లో చేరారు.

# జర్నలిస్టులకు అక్రెడిటేషన్ల విధివిధానాలపై సమావేశం




**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గదర్శకాలు రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, ప్రథమ సమావేశం శనివారం, బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్, కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమీర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి , సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె .నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.యస్. జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్ (ఎం ఆర్) కు అందజేయాల్సిందిగా కోరింది.

# ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలి






**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** రామ్ కి నుండి జయశంకర్ నగర్ వరకు వర్షపు నీటిని అండర్ డ్రైనేజి ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నటువంటి డ్రైనేజ్ పనులను పరిశీలిస్తున్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారంలో డ్రైనేజ్ పనులు జరుగుతున్న సందర్భంలో డ్రైనేజ్ పైప్ లైన్లు గాని అదేవిధంగా మంజీరా పైప్ లైన్లు గాని పగిలిపోవడం జరుగుతున్నది కావున అధికారులు త్వరగా స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో జయశంకర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు

# అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రాకు అర్హత సాధించిన శాన్వీ లట్టాల







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి:** స్టేట్ డిబ్రుగర్ లో 24 వ తేది అక్టోబర్ నుండి జరుగుతున్న అండర్13 ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024 లో మణికొండ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ క్రీడాకారిని శాన్వీ లట్టాల అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రా కి అర్హత సాధించింది చివరి రౌండ్ లో అస్సాం క్రీడాకారిని తనిస్క్ గౌనవర్ మీద వరుస సెట్స్ లో 15/11,15/13 గెలుపొందింది. కాగా అతి చిన్న వయసులో అంటే 9 సంవత్సరాల శాన్వి లట్టాల అండర్13 అల్ ఇండియా ర్యాంకింగ్ టోర్నమెంట్ లో మెయిన్ డ్రా కి అర్హత సాధించి రికార్డ్ సృష్టించింది ఈ సందర్భంగా శాన్వి లట్టాల ని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తు లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు శాన్వి లట్టాల ఆడుతున్న మొట్ట మొదటి అండర్13 ర్యాంకింగ్ టోర్నీలోనే రెండు ఈవెంట్స్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో మెయిన్ డ్రా కి అర్హత సాధించినందుకు అంతర్జాతీయ క్రీడాకారులు జేబీఎస్ విద్యాధర్, బివిఎస్ కె లింగేశ్వరావు అభినందించారు బ్యాడ్మింటన్ లో శాన్వి కి మంచి భవిష్యత్ ఉంటుందని ఇంటర్నేషనల్ అంపైర్ సంపతిరావు సూరిబాబు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

# ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఆపి నిరుద్యోగులను మోసంచేయొద్దు

■ **ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య**









**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సు యాత్ర లో భాగంగా 9 వ రోజు సంగారెడ్డి చేరుకొని సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం బి . మల్లేశం అధ్యక్షతన సంగారెడ్డి లోని టీ న్ జి ఓ భవన్ లో శనివారం నాడు (26/10/2024) జరిగింది ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నవంబర్ 24 న హైదరాబాద్ లో జరిగే బారి బహిరంగ సభను జయప్రదం చేయటం తో పాటు మాలల కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను గ్రామాలలో చర్చపెట్టి ప్రజలకు వివరించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య పిలుపునిచ్చారు ఈ బస్సు యాత్ర లో కో - చైర్మన్ లులి లిబూర్గుల వెంకటేశ్వర్లు తల్లపల్లి రవి, చెరుకు రాంచందర్ గోపోజు రమేష్, మంత్రి నరసింహయ్య, మంచాల లింగ స్వామి,బేర బాలకిషన్, ఎ.చెన్న కేశవులు మేక వెంకన్న, గద్ద శ్రీను తాలుక అనిల్, యస్. నాను తదితరుల తో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ మాల మాదిగల సమస్యను బూచిగా చూపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం ఉద్యోగ నోటిఫికేషన్లను ఆపి రాష్ట్రం లోని నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని నిరుద్యోగ యువతపై బారం మోపారని నోటిఫికేషన్లు ఆపినందుకు నిరుద్యోగ భృతినీ వెంటనే ఇవ్వాలని చెన్నయ్య ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారులి లిభారతరాజ్యాంగం లో అంటరాని కులాల అన్నింటినీ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఒకచోట చేర్చి షెడ్యూల్డు కులాలు గా ఉండి ఐక్యంగా హక్కులు సాధించుకుంటూ కుల నిర్మూలన దిశగాలి లిపయనించాలని కోరుకుంటే మా సోదరుడు మంద కృష్ణ మాదిగ మనువాదుల సంకనెక్కి మనుధర్మ శాస్త్రం ప్రకారం మళ్ళీ మేము కులాలుగా విడిపోతామని పోరాటం చేస్తూనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడి మార్గం లో నడిచే మాలల నే మనువాదులని అంటున్నాడని చెన్నయ్య విమర్శించారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వర్గీకరపై ఉన్న ఆసక్తి తొందర, మీ మేనిఫెస్టోలో పెట్టిన దళిత డిక్లరేషన్, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు పై ఎందుకు లేదని , కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి రావాలని కష్టపడ్డ మాలలకు యూనివర్శిటీ వి సి లతో పాటు మిగతా నామినేటెడ్ పోస్టులలో కూడా అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల పై ఉన్న ద్వేషాన్ని విడనాడాలని చెన్నయ్య కోరారు.ఈ సమావేశంలో డా. బి జనార్ధన్, అనంతయ్య, విజయ రావు, బక్కన్న,రాజు, పుండరీకం, మొగిలయ్య, దుర్గప్రసాద్,సుజాత, అనిత, దేవయ్య, మణి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజేలో చేరిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

■ **ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ**

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 26:** తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సమక్షంలో శేరిలింగంపల్లికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు శనివారం టియుడబ్ల్యూజేలో చేరారు. టీఎస్ యుడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, మరికొందరు జర్నలిస్టులతో కలిసి టియుడబ్ల్యూజేలో చేరారు. నూతనంగా యూనియన్ లో చేరిన వారిని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్ లు శాలువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుం దని అల్లం నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్య క్రమంలో టీయూడ బ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టులు శశిధర్ శాస్త్రి, మహేష్ కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం

**పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ హామీ**

**శేరిలింగంపల్లి–నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 26:** తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటాయింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విధంగా చర్యలు





తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్‌లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జర్నలిస్టు నాయకులు జగన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, అశోక్, వినయ్ కుమార్, బేగ్, కిషోర్ లతో పాటు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రూ. 3,40,00 విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వివేక్









**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26: (నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 125 - గాజులరామారం డివిజన్ కి చెందిన రఫత్ ఉన్నిసా బేగం, 126 - జగద్గిరిగుట్ట డివిజన్ రింగ్ బస్తీ కి చెందిన వెంకట దీక్షిత, కొంపల్లి మున్సిపాలిటీ కి చెందిన పి.దేవేందర్ యాదవ్ ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రఫత్ ఉన్నిసా బేగం (రూ.1,00,000/-), వెంకట దీక్షిత (రూ.40,000/-) దేవేందర్ యాదవ్ ( రూ.2,00,000)లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందన్నారు.

## భౌరంపేట్‌లో బిజెపి సభ్యత్వ నమోదు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26: (నవభూమి ప్రతినిధి)** బౌరంపేట్ లోశనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బిజెపి నాయకులు కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట

# జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి

- **జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ట్యాంక్ బండ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ కే ఇలంబరితి ఐఏఎస్ ని కలిసి ప్రత్యేక చొరవ తీసుకొని మన్సూరాబాద్ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి వచ్చేటువంటి టాక్స్ ల ఆదాయం నిధులు తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చింతలకుంట హర్ష టయోటా మల్లికార్జున నగర్ కమాన్ రోడ్డు సాయినాథ్ కాలనీ, బ్యాంక్ కాలనీ, పద్మావతి నగర్, ప్రగతి నగర్ తదితర కాలనీలకు ప్రధాన రహదారి మరియు సుబ్బయ్య హోటల్ వెనకాల ఆగమయ్య నగర్ రోడ్లను వెంటనే నూతన రోడ్లు వేయాలని తెలిపారు 20 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి శివం హిల్స్, దుర్గా నగర్ నుండి ప్రగతి నగర్ రోడ్డు, రాజరాజేశ్వరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-1, ఫేస్-2 బాలాజీ నగర్ ట్రంక్ లైన్ రోడ్ వరకు సిసి రోడ్ల అభివృద్ధి పనులు చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ని కోరారు గత జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ప్రత్యేక చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిధులు కేటాయించడం జరిగిందని దాదాపు 319.90 సీసీ రోడ్ల అభివృద్ధి పనులు అన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయని 10 రోజుల్లో పనులు మొదలవుతాయని ఇంకా 4 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కొరకు ప్రపోజల్స్ పెట్టడం జరిగిందని తెలిపారు ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ప్రతి సంవత్సరం దాదాపు 500 కోట్ల రూపాయలు ఇంటి నిర్మాణ పర్మిషన్లక



ద్వారా, ఇంటి టాక్స్‌ల ద్వారా, వివిధ టాక్స్ ల రూపంగా జిహెచ్ఎంసికి ఆదాయం వస్తుందని అదే తీరుగా తిరిగి ఎల్బీనగర్ ప్రాంతానికే అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించాలని గతంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి కార్పొరేటర్లందరూ వివరించడం జరిగిందని ఇప్పుడు సానుకూలంగా అధికారులు స్పందించి నిధులు కేటాయిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో నియంతృత్వ ధోరణిలతో అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేసేవారని ఇప్పుడున్న ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను, కావాల్సిన అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి కీ, గత జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కి, ఇప్పుడున్న కే ఇలంబరితి ఐఏఎస్ కి జోనల్ కమిషనర్ హేమంత కేశవ పాటిల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# మేమే పేదల ఇళ్లకు భూమిని దానం చేసాం

- **మాపై తప్పుడు ఆరోపణలు సరికాదు**
- **హాజి బేగం వారసుడు మాజిద్ షరీఫ్**

**మల్కాజిగిరి మౌలాలి నవభూమి అక్టోబర్ 26:** మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదల ఇళ్ల కోసం ఉచితంగా అందజేసాం. మాపై మల్కాజ్గిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వారసులు తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అత్తాపూర్‌కు చెందిన హాజీబేగం వారసుడు మాజిద్ షరీఫ్ అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదలకు ఇళ్ళు స్థలాల కోసం పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీలో నాలుగు ఎకరాల భూముని ఉచితంగా ఇచ్చారన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ మాజీ చైర్మన్. మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చూపించాలనే తలంపుతో పోలీసులు, రాజకీయ నాయకులు మా వెనక ఉన్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమలనగర్ లోని 398, 399, 409, 410 సర్వే నంబర్ లలోని మాకు వారసత్వంగా వచ్చిన ఆస్తిపై కన్నేసిన సూర్యనారాయణ రెడ్డి, ఆయన వారసులు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చెస్తున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. అందులో భాగంగా గురువారం సూర్యనారాయణ రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తమ అనుచరులతో ప్రహరి గోడను కూల్చారన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. వారిపై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 824/2024, ఐఖ/ం 329(4), 324(4), 351(2) తీ/ఒ% 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. మాపై ఆరోపణలు చేసిన వారి వద్ద ఏమున్నా కోర్టు ద్వారా తేల్చుకోవాలన్నారు

# భవన నిర్మాణ కార్మికుడికి నష్టపరిహారం

- **బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** ,నియోజక వర్గం లోని షాపూర్ నగర్ లో, భవన నిర్మాణ ఓనర్ జమీన్ దగ్గర గత కొన్ని నెలల నుంచి భవన నిర్మాణ పనులు చేస్తున్న, మనీ అనే భవన భవన నిర్మాణ కార్మికుడు, ఓనర్ జమీన్, మన్ని కి రావలసిన ఒక్క నెల వేతనం రావాల్సి ఉండగా ఓనర్ జమీన్ వేతనం ఇవ్వకుండా మనీ మేస్త్రి కార్మికుడిని చాలా దురుసుగా మాట్లాడి బెదిరించి పంపించేవాడు.. భవన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక వాళ్లకు తెలిసిన సన్నిహితుల ద్వారా రవిసింగ్ అనే కార్మిక నాయకుడు ఆపదలో ఉండే కార్మికులకు అండగా ఉంటూ న్యాయం చేస్తాడని తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం దగ్గరికి వెళ్లి భవన నిర్మాణ కార్మికునికి జరిగిన అన్యాయం గురించి వివరించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన భవన నిర్మాణ ఓనర్ జమీన్, తో మాట్లాడి మనీ కి రావాల్సిన



ఒక్క నెల వేతనం మొత్తం ఇప్పించడం జరిగింది... మనీ మేస్త్రి భవన నిర్మాణ కార్మికుడు మాట్లాడుతూ ఆపదలో వున నన్ను ఒక దేవుడిలా నన్ను మా కుటుంబాన్ని ఆదుకున్న కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించే అలుపెరుగని నాయకుడు : ఎమ్మెల్యే కె.పి వివేకానంద

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)** ప్రతి రోజు రెండు వందల నుండి మూడు వందల వరకు ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానందని కలవడానికి వస్తుంటారు, ఓర్పుతో ప్రతి ఒక్కరిని చివరి మనిషి వరకు కలిసి సమస్యలు వినడం, పరిష్కారించడం నా దేహ్యం అన్నారు. ఎమ్మెల్యే కె.పి.వివేకానంద వారి సమస్యలను విని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎంతో దూరం నుండి వచ్చిన మా సమస్యను వినడమే కాకుండా సమస్య పరిష్కారం కోసం చొరవ చూపడం చాలా ఆనందంగా ఉందని బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.













# శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం అవకతవకలపై సర్కార్ దృష్టి

- సీరియస్‌గా పరిగణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- త్వరలోనే రాజకీయ.అధికారిక ప్రాంతంలో అల్లర్లు సృష్టించే అవకాశం

**హైదరాబాద్,అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి వద్ద ఉన్న కోటమ్మ మైసమ్మ అమ్మవారి దేవాలయం వద్ద అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి రాష్ట్ర సచివాలయం స్థాయిలో అంతర్గతంగా కదలిక వచ్చినట్టు భావిస్తున్నారు. లక్షలాదిమంది ఈ జాతరను సందర్శిస్తూ ఉంటారు. అయితే అక్కడ తగిన వసతులు లేకపోవడం పెద్ద మైనస్ గా మారింది. దీంతో పెద్ద ఎత్తున అక్కడ ఆలయ నిర్వహణకు సంబంధించి మరియు జాతర నిర్వహణకు సంబంధించి ప్రభుత్వానికి వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఇటీవల మీడియాలో కథనాలు కూడా పెద్ద ఎత్తున ప్రచురితం అవుతున్నాయి. దీంతో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్టు సమాచారం. అసలు అక్కడ ఉన్న భూమి ఎంత, ఉసిరికాయల పల్లిలోని శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం చరిత్ర ఏమిటి, అక్కడ భూమి ఎలా వచ్చింది, జాతర నిర్వహించినప్పుడు చుట్టుపక్కల వేలుస్తున్న షాపుల మతలబు ఏమిటి అనే దిశగా ఫిర్యాదులు వచ్చినట్టు తెలుస్తోంది. సమీప భవిష్యత్తులో ఈ వ్యవహారం పెను రాజకీయ మరియు అధికార మరియు సామాజిక ప్రకంపనలు సృష్టించే అవకాశాలు లేకపోలేదు. వాస్తవానికి ఈ ఆలయానికి నిర్వాహకులుగా ఇల్లందుకు చెందిన పర్స పట్టాభి అనే వ్యక్తి కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆలయం చుట్టుపక్కల ఉన్న భూసేకరణ లేదా రిజిస్ట్రేషన్ లేదా భూ బదలాయింపు వంటి అనేక అంశాలలో ఆరోపణలు వస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికార యంత్రాంగం దీనికి సంబంధించి నిర్వాకాలను ప్రదర్శిస్తున్నదని, నిర్లక్ష్యంతో ఉన్నదని , అక్రమార్కులకు వత్తాసు





ఇస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆలయానికి సంబంధించి తమకు కూడా భాగస్వామ్యం ఉండాలని గిరిజనులు ప్రత్యేకంగా కోరుతున్నారు. ముఖ్యంగా ఆలయ పాలకవర్గంలో తమకు తగిన చోటు లేకపోవడం పై మండిపడుతున్నారు. మరి కొన్ని రోజుల్లో ఆందోళన బాటలో పయనించేందుకు సిద్ధమవుతున్నారు. ఈలోగా రాష్ట్ర ముఖ్యమంత్రిని లేదా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిని ఒకసారి కలుసుకుని తమ డిమాండ్ ను లిఖితపూర్వకంగా ఇచ్చేందుకు సమాయత్తం అవుతున్నారు. అయితే అక్రమాలకు పాల్పడుతున్న ఆలయ నిర్వహకులపై అధికార యంత్రాంగం చూసి చూడనట్టు ఉంటున్నదని ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున ఉండటం గమనార్హం.

దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర మంత్రి సైతం ఎలాంటి అక్రమాలను అవకతవకలను సహించేది లేదని దేవదాయ శాఖ కమిషనర్ కు దేశాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. అంతర్గత కసకత్వం పూర్తయిన అనంతరం అధికారికంగా ఒక ప్రకటన వెలుపడే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పుడు ఉసిరికాయలపల్లిలోని దేవదాయ శాఖ పరిధిలో ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయం ప్రకంపనలు సృష్టిస్తున్నది.

## కృష్ణారావు వ్యాఖ్యలను ఖండించిన

# కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

- ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసిందన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలపై తీవ్ర విమర్శ
- టిఆర్ఎస్ ప్రభుత్వం సగం చేసి వదిలేసిన పనులను మేా ప్రభుత్వం పూర్తి చేస్తున్నది
- ఎమ్మెల్యే పెండింగ్ పనుల పూర్తి కోసం కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదం
- గత రెండు సార్లుగా చేయని అభివృద్ధి, 9 నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలి
- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలి కొదిలేసిందన్న ఎమ్మెల్యే కృష్ణారావు వ్యాఖ్యలను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా 95 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న కృష్ణారావు...మళ్లీ నేడు పెండింగ్ పనులు పూర్తికి కృషి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో 10 సంవత్సరాలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి..నియోజకవర్గంలో 95 శాతం పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే చెప్పారన్నారు. నిజానికి ఎన్నికల ముందు చెప్పినట్టు..95 శాతం పనులు పూర్తి చేస్తే ఇంకా చేయటానికి ఏమీ మిగిలి ఉండవన్నారు. పదేపదే కృష్ణారావు నేను అభివృద్ధి చేస్తున్నాను.. నేను అభివృద్ధి చేస్తున్నాను అంటూ గొప్పలు చెప్పుకోవడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, 10 ఏళ్లలో చేయని పనులను, సగం చేసి వదిలేసిన పనులను రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. తన అసమర్ధ నిర్వాకాన్ని ఎమ్మెల్యే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పై వేయాలని చూస్తున్నట్లుగా ఉందన్నారు. నియోజకవర్గంలో చేయాల్సిన పనులన్నీ పూర్తయ్యాయి అని చెప్పే ఎమ్మెల్యే.. ఇంకా చేయాల్సినవి ఏమున్నాయో ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గత రెండు సార్లుగా చేయని అభివృద్ధి ఈ తొమ్మిది నెలల్లో ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు.

# పేదల పాలిట సంజీవని సీఎం సహాయనిధి

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన బద్క పూజకు రూ.2లక్షల 50వేలు,తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన అల్వాల తిరుపతయ్యకు 2లక్షల 50వేలు, విలువజేసే ఎల్వోసీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తున్నదని, ఎటువంటి కష్టమొచ్చినా తానున్నాన్న భరోసాను ఇస్తున్నదన్నారు. ఆర్థిక స్తోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా వైద్యం కోసం సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెదురువెల్లి భాస్కర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అనుమగళ్ళ రమేష్,
దిద్దెల ముత్యాలు,రామకృష్ణ, ఖాజాపాషా, హరి ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, బద్క తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



# కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని పరామర్శించిన శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి, అక్టోబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డిని మోకాళ్ళ సర్జరీ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి శనివారం ఆమె నివాసానికి వెళ్లారు. అనంతరం ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రాజేష్ గౌడ్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరిస్తాం

## ఉద్యోగ సంఘాల నేతలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి** రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ప్రజాభవన్లో ఉద్యోగ జేఏసీ నాయకులు పలు సమస్యలపై కలిసి విజ్ఞప్తి చేసిన సందర్భంగా ఆయన వారికి భరోసా ఇచ్చారు. డి ఎ లు, ఇతర అంశాలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు వినడానికి, చర్చించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు యావత్తు క్యాబినెట్ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని అన్నారు. కుల గణన విషయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహకరించి త్వరితన పూర్తి చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ మారం జగదీష్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు తదితరులు ఉన్నారు.





# యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియలో మరో ముందడుగు పడింది





**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. మొత్తం యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయించింది. వీటితో యూనివర్సిటీ క్యాంపస్ లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను స్వీకరించింది. ప్రపంచ స్థాయి అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులు ఉండేలా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. శనివారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆ కంపెనీ ప్రతినిధుల బృందం సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ చర్చలు జరిపింది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలంలో మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగస్ట్ లోనే యూనివర్సిటీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కడ అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్ నిపుణులతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూనాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం తరఫున అందుకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా, వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- అధిక ధరలను వెంటనే తగ్గించాలి
- సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డిమాండ్




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి),** దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హోటల్ భవన నిర్మాణ కార్మికుల, చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని నియంత్రించడంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని 2014 ఎన్నికలలో అచ్చుద్దిన్ పేరుతోటి దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే . దేశ సంపదను మాత్రం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ పార్టీల నాయకులు ఉమ్మడిగా లూటీ చేస్తున్నారని ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. ధరలు పెంచేందుకు బడాబాబులు బ్లాక్ మార్కెట్ల లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, దేవదానం బి, సత్యం రావుల స్వాతి, ఎండి జాకీర్ హుస్సేన్, డి కరుణాకర్, పార్టీ సీనియర్ నాయకులు జి వెంకన్న, మల్లారెడ్డి టీవీఎస్ రమణ ఆంజనేయులు, శ్రీశైలం, నర్సింలు, భాష కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్‌బీ ఫారెస్ట్ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖల రివ్యూ మీటింగ్

**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** తెలంగాణలో అటవీ అనుమతులు లేక ఆగిపోయిన రోడ్ల నిర్మాణంపై విస్తృతంగా చర్చిస్తున్న ఇరువురు మంత్రులు అటవీ అనుమతులకు ఉన్న అడ్డంకులను అధిగమించేందుకు మరింత వేగంగా కృషి చేయాలని అధికారులకు సూచించిన ఇరువురు మంత్రులు అటవీ అనుమతుల వల్ల ఆర్ %ఆ% బీ పరిధిలో దాదాపు 91 పనులు పెండింగ్ లో ఉన్నట్టు తెలిపిన అధికారులు అటవీ అనుమతులు సాధించేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ఇరు శాఖల అధికారులకు సూచించిన మంత్రులు రహదారుల నిర్మాణం ఆలస్యం అయితే, రాష్ట్ర ప్రగతి కుంటుపడుతుందన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దాదాపు 7 రోడ్డు పనుల ప్రాజెక్టులు అటవీ అనుమతులు లేక 5 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్నాయని తెలిపిన ఆర్ బీ అధికారులు వేగంగా అటవీ అనుమతులు సాధించేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని అటవీ అధికారులకు సూచించిన మంత్రి కొండా సురేఖ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఛాంబర్ లో కొనసాగుతున్న సమావేశం

# భూగర్భ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేయాలి,: ఎమ్మెల్యే వివేక్









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధి)–** భూగర్భ మురికినీటి పైపు లైను పనులు నిర్మించాలని ఎమ్మెల్యేను కలిసిన ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా సంక్షేమ సంఘం సభ్యులు. ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ని పేట బషీరాబాద్ లోని క్యాప్ కార్యాలయములో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రణీత్ ప్రణవ్ ఫ్లోరా కాలనీకి చెందిన సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక కౌన్సిలర్ భరత్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగాకలిశారు.

ఈ సందర్భంగా కాలనీలో మంచినీటి సరఫరా పైపు లైను పనులు పూర్తి చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు, – భూగర్భ మురికినీటి పైపు లైను పనులు నిర్మించాలని ఎమ్మెల్యే ని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుం డా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సభ్యులు బండి శ్రీను, కార్తీక్, రమేష్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, సుకన్య తదితరులు పాల్గొన్నారు..

## చర్ల మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం, పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**చర్ల అక్టోబర్ 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రైతు వేదిక కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై అధికారుల దగ్గరికి వస్తే వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గం చూపాలని తెలిపారు

# జీహెచ్ఎంసీ సర్కిల్-12లో అక్రమ నిర్మాణాల జోరు

**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** జీహెచ్ఎంసీ సర్కిల్–12లో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి అనుమతులు లేకున్నా బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం, సిబ్బంది కొరత కారణంగానే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఏ డివిజన్ లో చూసినా ఏగల్లీలో చూసినా అక్రమ నిర్మాణాలే వెలుగు చూస్తున్నాయి. సెల్లార్ తో పాటుగా 7అంతస్థుల భవనాలే దర్శనం ఇస్తున్నాయి. ఎం.ఎన్.జె ఆసుపత్రి ప్రక్కన ఓ కార్పొరేటర్ ఏలాంటి అనుమతులు లేకుండా 9 అంతస్తులు నిర్మించారు. జీహెచ్ఎంసీ అధికారులు సైతం అందినకాడికి దండుకుని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అలాగే విజయనగర్ కాలనీ మారుతీ విలాస్ లేన్ ప్రక్క సందులో, స్టార్ గంగా ఆఫీసు ప్రక్కన అక్రమ నిర్మాణం జరుగుతోంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ నుంచి విజయనగర్ కాలనీ డివిజన్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఓ నేత అదే కాలనీలో 7 అంతస్తుల భవనాన్ని నిర్మించారు. నిలోఫర్ ఆసుపత్రి స్థలాన్నే ఓ వ్యక్తి కబ్జా చేసి ఏడంతస్థుల భవనాన్ని నిర్మించారు. ఈ విషయాన్ని నిలోఫర్ ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అక్రమాలపై హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. బహుళ అంతస్తులు నిర్మిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతోంది. అధికారులు కార్యాలయాలకే పరిమితం అవుతుంటే బస్తీల్లో మాత్రం అక్రమ నిర్మాణాలు జరిగుతున్నాయి. సర్కిల్–12 టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక ఏసీపీ , ఒక చైన్ మెన్ మినహా మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల జరిగిన బదిలీల్లో ఇక్కడ ఉన్న ఏకైక సెక్షన్ ఆఫీసర్ యాకుత్ పురాకు బదిలీ అయ్యారు. అక్కడ ఉన్న సెక్షన్ ఆఫీసర్ ఇక్కడ రిపోర్టు చేసి మరుసటి రోజు నుంచే సెలవులో వెళ్ళారు. సెక్షన్ ఆఫీసర్ లేక నెలలు గడుస్తున్నా ఆ పోస్ట్ భర్తీ కాలేదు. లీవులో వెళ్ళిన మహిళా ఉద్యోగి విధుల్లో చేరలేదు. సిబ్బంది కొరత కారణంగా ఆఫీసు






సబార్డినేట్లను చైన్ మెన్ గా వాడుకుంటున్నారు. వీరికి అదనంగా ఓ ప్రైవేటు వ్యక్తిని షాడో చైన్ మెన్ గా అనధికారికంగా నియమించుకున్నారు. షాడో చైన్ మెన్ ఇక్కడ కీలకంగా మారారు. అతడు చెప్పిందే సర్కిల్–12లో వేదంగా ఉంటోంది. సిబ్బంది లేకనే ఏరియాలో తిరగలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాబట్టి సర్కిల్–12 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకట్టవేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై డీసీ సీహెచ్ నాగేశ్వరరావు ను వివరణ కోరగా నా దృష్టి కి రాలేదని, అక్రమ నిర్మాణాలని తెలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభాకర్ రెడ్డి

### ఘనంగా ఉదిత్యాల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి ఆత్మబంధువు పేద, బడుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉడిత్యాల శ్రీధర్ గౌడ్ అభివర్ణించారు. శనివారం ప్రభాకర్ రెడ్డి జన్మదిన సం సందర్భంగా శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి వేడుకలను ఘనంగా చేపట్టారు. పేదల పెన్నిధి మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి నమ్మిన బంటుగా ఉంటూ అందరి ఆదరాభిమానాలు చూరగొం టున్నారని కొనియాడారు. ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని శ్రీధర్ గౌడ్ బ్రదర్స్ ఆకాంక్షించారు.

## అందరివాడు పట్ల ప్రభాకర్ రెడ్డి..

**మాజీ ఏఎంసీ డైరెక్టర్ అల్లె తిరుపతయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** పేదల పెన్నిధి, అందరి క్షేమం కోరేవారు ఉమ్మడి జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఉమ్మడి బాలనగర్ మండల మాజీ ఏఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రభాకర్ రెడ్డిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి చేత కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, యాదిరెడ్డి, కుచ్చురక్కల్ శ్రీశైలం, అల్లే మల్లేష్, కొంగళ్ల శ్రీను, పాలకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### వేడుకలకు హాజరైన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు





**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ జన్మదిన వేడుకలు శనివారం బాలనగర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు మాజీ మంత్రులు డాక్టర్ లక్ష్మారెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అంజయ్య యాదవ్ తో పాటు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ఈ స్థాయికి రావడానికి ప్రధాన కారణం మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అని కొనియాడారు. వెన్నుపోటు రాజకీయాలు చేసిన వారు భవిష్యత్తులో బాగుపడినట్లు చరిత్రలో లేదని తెలిపారు. అలా వెన్నుపోటు పొడిచే వర్గం ఇక్కడ లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరు పట్ల ప్రజల్లో తీర వ్యతిరేకత మొదలైందని, టిఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకు పెరిగిపోతుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి వెంటే తామంతా, ఆయనను తిరిగి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. తన జన్మదిన వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు బాలానగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి పెద్దయపల్లి చౌరస్తాలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నిరంజర్ రెడ్డి, జడ్చర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్, రాజాపూర్ మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, లింగు నాయక్, పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, జగన్ నాయక్, యాదగిరి గౌడ్, గోపాల్ రెడ్డి, కోడ్గల్ యాదయ్య, కప్పరి బచ్చిరెడ్డి, సూదిని శివానంద్ రెడ్డి, ఉడిత్యాల శ్రీధర్ గౌడ్, భూపాల్, ఉదిత్యాల మల్లేష్ తదితరులు హాజరైనారు.

## లక్ష్మన్న నమ్మిన బంటు ప్రభాకర్ రెడ్డి..

**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి నమ్మినబంటు డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అని జడ్చర్ల మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ దొరేపల్లి లక్ష్మీ రవీందర్ అభిప్రాయపడ్డారు. శనివారం పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా బాలానగర్ మండలం పెద్దయ్యపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో రవీందర్ దంపతులు పాల్గొని శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ లక్ష్మారెడ్డి అండదండలతో అంచలంచలుగా ఎదుగుతున్న ప్రభాకర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజల ఆదరాభిమానాలు చురగొనాలన్నారు.

# తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ మీట్‌లో గోల్డ్ సాధించిన విజే జిమ్నాస్టిక్స్ విద్యార్థి రుద్రాంష్ రెడ్డి






**హైదరాబాద్ 26 అక్టోబర్ (నవభూమి):** అక్టోబర్ 22 నుండి 24 వరకు నిర్వహించిన తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ మీట్ లో తొమ్మిది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా వీరిలో అండర్ 12 బాలుర క్యాటగిరిలో ఫ్లోర్ అండ్ టేబుల్ వాల్ట్ ఈవెంట్లో రుద్రాంష్ రెడ్డి గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. అదేవిధంగా అండర్ 10 బాలుర విభాగంలో జై శీల్ పటేల్, అండర్ 8 బాలుర విభాగంలో గురు శరన్ లు గోల్డ్ మెడల్ గెలుచకున్నారు. జిమ్నాస్టిక్స్ బీమ్ విభాగంలో అండర్ 10 క్యాటగిరిలో ఇష్టా రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించగా... అండర్ 10 బాలికల కేటగిరిలో ఫ్లోర్ విభాగంలో వైష్ణవి రెడ్డి గోల్డ్ మెడల్ గెల్చుకున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి అన్ని వయసులో విభాగాల నుండి ఛాంపియన్స్ అయిన వాళ్ళు అందరూ పాల్గొనగా నగరంలోని విజే జిమ్నాస్టిక్స్ స్టూడెంట్స్ మాత్రమే ఫ్లోర్ మరియు టేబుల్ వాటిలో 24 పథకాలను సాధించి ఛాంపియన్ లుగా నిలిచారు. ఈ సందర్భంగా వీ జే జిమ్నాస్టిక్స్ కోచ్ విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ చూపడం ద్వారా తమ విద్యార్థులు 24 పథకాలను సాధించడం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా పిల్లల మేధాశక్తిని మరింత పెంచడానికి అవకాశం ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులంతా కూడా చదువులతో పాటు పిల్లలకు క్రీడల్లో సరైన శిక్షణ అందించడం ద్వారా వారికి మెరుగైన జీవితాన్ని కానుకగా ఇచ్చినట్లు అవుతుందని ఈ సందర్భంగా విజయ్ పాల్ రెడ్డి పేర్కొన్నారు.

# కోర్టు భవన నిర్మాణాలకు భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీ సుధ

**ఖమ్మం–నవభూమి:** మధిర పట్టణంలో రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 కోర్టు కాంప్లెక్స్ లు, రూ. 39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రికార్డ్స్ భవన నిర్మాణ పనులకు శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి పి. శ్రీ సుధ, హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, కాజా శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి. రాజగోపాల్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భవన ప్లాన్ ను న్యాయమూర్తులు పరిశీలించారు. పనులు ప్రారంభించి, నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని న్యాయమూర్తులు అన్నారు.

అనంతరం రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ కోర్ట్ ను న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర సీనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి మీరా ఖాసీం సాహెబ్, మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కార్తీక్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ రాంబాబు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్మోహన్ రావు, కట్ట పూర్ణచంద్రరావు, చావలి రామరాజు, కావూరి రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26:(నవభూమి ప్రతినిధీ )** ఎ.పి.హెచ్.బి. కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్..కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ అన్నారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎ.పి.హెచ్.బి. కాలనీలో రూ.49 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు ఓపెన్ జిమ్ అభివృద్ధి పనులకు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ గార్లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కోట్ల రూపాయల నిధులను వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని అనేక కాలనీలను తమ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసామని ఎమ్మెల్యే అన్నారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎరువ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్ సీనియర్ నాయకులు జల్ద లక్ష్మీనాథ్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, యాదిరెడ్డి, కార్తీక్ గౌడ్, మోహన్ లాల్, రహీం, లక్ష్మణ్ గౌడ్, సతీష్ గట్టోజీ, రమ్మీ, బాలు నేత, శ్రీనివాస్, అల్లావుద్దీన్,సాయి, టింకు బాబురావు, గౌస్ మహిళా నాయకులు తారక రాణి, ఈశ్వరి, కరుణ, ఎ.పి.హెచ్.బి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎరువ సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి సాయిబాబు, కాలనీ వాసులు రామచంద్రరావు, జగన్మోహన్ రావు, భాష, వెంకట్ రెడ్డి, రాము, మధు, దుర్గాప్రసాద్, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు

# బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవేర్నెస్ వాక్

- లుంబిని పార్క్ నుండి ఎం ఎన్ జె ఆసుపత్రి వరకు ర్యాలీ
- పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ







**హైదరాబాద్, అక్టోబర్ 26, నవభూమి ప్రతినిధి–** ఎంఎన్ జే క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉదయం లుంబిని పార్క్ నుండి రెడ్ హిల్స్ లోని ఎం ఎన్ జె క్యాన్సర్ ఆసుపత్రి వరకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వివిధ కళాశాలల విద్యార్థులు, నర్సింగ్ విద్యార్తులు ఆసుపత్రి వైద్యులు తో కలిసి రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు అవేర్ నెస్ వాక్ లో ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రొమ్ము క్యాన్సర్ ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తిస్తే తొందరగా నయం అవుతుందన్నారు. వైద్య పరీక్షల కోసం జిల్లాల్లో కూడా ప్రభుత్వం వైద్య సెంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. రొమ్ము క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒకసారైనా పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్స పొందిన వారు పాల్గొని తమ అనుభవాలను, అలాగే ఆసుపత్రిలో ఇచ్చిన వైద్యం పై వివరించారు. ఎం ఎన్ జె డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ... అక్టోబర్ నెలంతా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాన్సర్ విషయంపై ఆసుపత్రిలో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో క్యాన్సర్ చికిత్సలు నిర్వహించుకున్న సుమారు 40 మంది కి నయమైనట్లు, వారి అనుభవాలను కూడా వివరించారు. బెస్ట్ క్యాన్సర్ ను తొందరగా గుర్తిస్తూ నయం చేయవచ్చని ఆసుపత్రి డైరెక్టర్ శ్రీనివాసులు శ్రీనివాసులు తెలిపారు తెలిపారు. 20 ఏళ్లవారు సంవత్సరానికి ఒకసారి, 40 ఏళ్లు వచ్చినవాళ్లు ప్రతినెల స్క్రీనింగ్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని క్యాన్సర్ చికిత్స నిర్వహించుకునేందుకు వరంగల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో క్యాన్సర్ ఆసుపత్రులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రపోజల్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు, సానుకూలంగా స్పందించిన మంత్రి పలు జిల్లాల్లో త్వరలో నిర్మించేందుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ జె ఆసుపత్రి వైద్య సిబ్బంది, వివిధ కళాశాలలు, నర్సింగ్ విద్యార్థులు, విద్యార్థినిలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ మీట్‌లో గోల్డ్ సాధించిన విజే జిమ్నాస్టిక్స్ విద్యార్థి రుద్రాంష్ రెడ్డి



**హైదరాబాద్ 26 అక్టోబర్ (నవభూమి):** అక్టోబర్ 22 నుండి 24 వరకు నిర్వహించిన తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ మీట్ లో తొమ్మిది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా వీరిలో అండర్ 12 బాలుర క్యాటగిరిలో ఫ్లోర్ అండ్ టేబుల్ వాల్ట్ ఈవెంట్లో రుద్రాంష్ రెడ్డి గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. అదేవిధంగా అండర్ 10 బాలుర విభాగంలో జై శీల్ పటేల్, అండర్ 8 బాలుర విభాగంలో గురు శరన్ లు గోల్డ్ మెడల్ గెలుచకున్నారు. జిమ్నాస్టిక్స్ బీమ్ విభాగంలో అండర్ 10 క్యాటగిరిలో ఇష్టా రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించగా... అండర్ 10 బాలికల కేటగిరిలో ఫ్లోర్ విభాగంలో వైష్ణవి రెడ్డి గోల్డ్ మెడల్ గెల్చుకున్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి అన్ని వయసులో విభాగాల నుండి ఛాంపియన్స్ అయిన వాళ్ళు అందరూ పాల్గొనగా నగరంలోని విజే జిమ్నాస్టిక్స్ స్టూడెంట్స్ మాత్రమే ఫ్లోర్




టేబుల్ వాటిలో 24 పథకాలను సాధించి ఛాంపియన్ లుగా నిలిచారు. ఈ సందర్భంగా వీ జే జిమ్నాస్టిక్స్ కోచ్ విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ చూపడం ద్వారా తమ విద్యార్థులు 24 పథకాలను సాధించడం గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. క్రీడల ద్వారా పిల్లల మేధాశక్తిని మరింత పెంచడానికి అవకాశం ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులంతా కూడా చదువులతో పాటు పిల్లలకు క్రీడల్లో సరైన శిక్షణ అందించడం ద్వారా వారికి మెరుగైన జీవితాన్ని కానుకగా ఇచ్చినట్లు అవుతుందని ఈ సందర్భంగా విజయ్ పాల్ రెడ్డి పేర్కొన్నారు.

# రాజాపూర్ మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు

**షాద్‌నగర్–నవభూమి ప్రతినిధి :** మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి నడుస్తున్నారని, పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని రాజాపూర్ మండలం మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ పేర్కొన్నారు. శనివారం డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బాలానగర్ మండలం పెద్దయ్య పల్లి గేట్ వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో రమేష్ నాయక్ దంపతులు పాల్గొని శాలువాలు పూలమానులతో ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నమ్మిన వారి కోసం అండగా నిలిచే నేత ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి అండదండలతో రాజకీయంగా మరింత ఎదగాలని వారు ఆకాంక్షించారు.



# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బ్యాంకు ఉద్యోగి పెద్దాపురం శ్రీనివాస్ గౌడ్ తన తల్లి కీర్తిశేషులు వసంత గారి జ్ఞాపకార్థం దేవాలయ అభివృద్ధికి 15వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పి శ్రీనివాస్ గౌడ్, జ్యోతి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన శ్రీనివాస్ గౌడ్ జ్యోతి దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్ నాయక్, రాఘవేందర్, సుప్ప నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్యకర్త త్యాగాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ: శ్రీవర్ధన్‌రెడ్డి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొత్తూరు మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మెంబర్షిప్ కార్యక్రమం లో పాల్గొన్నారు.వారితో పాటు బీజేపీ సీనియర్ నాయకులు మాణిక్యం, మండల అధ్యక్షులు మంగలి రమేష్, శివలింగం, కుమార్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని బీజేపీ లో కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని, అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.స్థానిక సమస్యలపై కార్యకర్తలు నిరంతరం ప్రశ్నించాలని అన్నారు. క్రియాశీలక సభ్యత్వం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త 100కు పైగా మెంబర్షిప్ చేయాలనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. అనేక హామీలు ఇచ్చి రైతులను, మహిళలను, విద్యార్థులను, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని అన్నారు. కాబట్టి దేశంలో అత్యధికమైన మెంబర్లుగా ఉన్న పార్టీ బీజేపీ అని,దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు.2047 వరకు అభివృద్ధి దేశం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని,ఇందులో భాగంగా అందరూ బీజేపీ లో సభ్యులుగా చేరి, వికసిత్ భారత్ నిర్మాణం లో భాగస్వాములు అవ్వండని అన్నారు. అన్ని పార్టీల కన్నా బీజేపీ భిన్నమైందని, సిద్ధాంతాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ అని అన్నారు.రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా ఆవిర్భవించిందని అన్నారు. క్రమ శిక్షణ నిబద్ధత తో బీజేపీలో పని చేస్తే కార్యకర్తలను నాయకులుగా గుర్తించే పార్టీ బీజేపీ అని,కాబట్టి అందరూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, భరతమాత సేవలో కొనసాగాలని కోరారు.

# రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్




**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి:** షాద్ నగర్ పట్టణంలో పెద్ద ఎత్తున స్థాపించిన రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. మార్ట్ నిర్వాహకులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార అభివృద్ధిలో గణనీయమైన మార్పులతో ప్రజలకు నాణ్యమైన ధరలకు సరుకులు అందజేయాలని సూచించారు. ప్రతి చిన్న విషయానికి హైదరాబాద్ కు వెళ్లకుండా హెూల్సేల్ గా అతి తక్కువ ధరతో ఇక్కడ వస్తువులు సరుకులు అందిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా శంకర్ సచించారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులు ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించారు. షాపింగ్ మార్ట్ లో కొన్ని సరుకులను ఎమ్మెల్యే కొనుగోలు చేసి బిల్లు చెల్లించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య,చెంది తిరుపతిరెడ్డి, చెల్లా శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రాహీం, అగనూరు బస్వం, బాలరాజ్ గౌడ్, రఘు, ముబారక్, హుస్సేన్, సయ్యద్ ఖదీర్, యాదగిరి యాదవ్, ఇసాక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**షాద్ నగర్ కళాశాలలో త్వరలో ప్రారంభించబోయే నూతన భవన నిర్మాణానికి సంబంధించిన పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. సాంకేతిక నిపుణులను కలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ వారితో నిర్మాణానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట పలువురు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# సభ్యత్వ నమోదును విస్తృతం చేయండి: విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**ఫరూఖ్ నగర్ మండలంలోని రెండవ రోజు మధులపూర్, గంట్లవెల్లి, కమ్మదనం, పెద్ద చిల్కమర్రి, వెలిజర్ల, కొండన్న గూడ, దూస్కల్ గ్రామాల్లో 15 పోలింగ్ బూత్ లలో బిజెపి సభ్యత్వం కార్యక్రమం సభ్యత్వ ప్రముఖ్ ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై సభ్యత్వం చేయించడం జరిగింది. విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు మెంబెర్ లను,సర్పంచ్లను, ఎంపిటిసిలను గెలుపుంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం స్వీకరించి నరేంద్రమోధీ గారి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగుస్తుంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి జిల్లా పార్టీకి అందించాలని కోరారు. పార్టీలో పదవులు రావాలంటే వ్యక్తిగతంగా 100 సాదారణ సభ్యత్వం చేయాల్సిందే అని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లలో రెండు వందల సభ్యత్వం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చేగు సుధాకర్, కరెడ్ల నరేందర్ రెడ్డి, అభి గౌడ్, నారాయణ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, మల్లేష్, లక్ష్మణ చారి ఉన్నారు.

